## :: ధనుర్మాసోత్సవమ్ :: శ్రీ ఆండాళ్ శ్రీవ్రత సంకీర్తనలు ::

**:: రచన : శ్రీమతి తెలికిచర్ల కందాడై సీతమ్మ గారు – 27.12.2021 ::**

**:: సంగీతం : శ్రీ గరిమెళ్ళ బాలకృష్ణ ప్రసాద్, ఆస్థాన విద్వాంసులు, తి.తి.దే. ::**

**:: గానం : డా॥ కొమాండూరి వేంకట కృష్ణ, అధ్యాపకులు, ఎస్.వి. సంగీత నృత్య కళాశాల. ::**

**01.** పల్లవి : ఆ పరమాత్ముతో అధిక సంబంధము ।
నొంది తిరుగు గోపకుని చెలియా లెమ్మా ॥

॥ ఆ పరమాత్ముతో ॥

**02.** చరణం : మంచున తలలు తడియ మాధవు నామము పాడి నీ ।
పంచనున్న దూలమును పట్టి నిలుచుంటి మమ్మా చెలియా లెమ్మా ॥

॥ ఆ పరమాత్ముతో ॥

**03.** చరణం : ఐశ్వర్య బల శౌర్యముల్ అలరు రావణుని దృంచి ।
ఆశ్రిత వాత్సల్యుడే యైన తిరుమగనుని పాడ చెలియ లెమ్మా ॥

॥ ఆ పరమాత్ముతో ॥

**04.** చరణం : ఇది ఏమి పెను నిద్దుర ఇందరు విని నవ్వగ ।
సుందరీ మాటాడవే చోద్యమ్మికనైన లెమ్మా ॥

॥ ఆ పరమాత్ముతో ॥

\- - -